RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.



Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి13 పేజీలు 08 శుక్రవారం 27 జూన్ 2025




# డ్రగ్స్ నియంత్రణకు ఈగల్

మన సాక్షి గొంతుక డెస్క్ డ్రగ్స్ నియంత్రణకు ఈగల్ ఫోర్స్ ఏర్పాటు చేస్తున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారురాష్ట్రంలో డ్రగ్స్ కార్యకలాపాలను ఈగల్ నిశితంగా గమనిస్తుందన్నారు. శిక్షణ పొందిన ఈగల్ ఫోర్స్ జల్లెడ పడుతుందన్నారు. డ్రగ్స్ రహిత తెలంగాణ కోసంప్రజా ప్రభుత్వంతో ప్రతి ఒక్కరూ కలిసి నడవాలని ఆయన పిలుపునిచ్చారు.నేటి యువత డ్రగ్స్, గంజాయికి జీవితాలను చిద్రం చేసుకుంటున్నారని రేవంత్ రెడ్డి అన్నారు. , మత్తు పదార్థాలకు యువత ఎక్కువగా బానిస అవుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాసంస్థల్లో మత్తు పదార్థాలకు అలవాటవుతున్నారని, ఒకవేళ అలా జరిగితే ఆయా విద్యాసంస్థల లైసెన్స్ రద్దు చేస్తామని ముఖ్యమంత్రి హెచ్చరించారు.

# అవినీతి చక్రవర్తి బిరుదు ఇవ్వాలి



మన సాక్షి గొంతుక డెస్క్ అవినీతి చక్రవర్తి బిరుదు రేవంత్ రెడ్డికి ఇవ్వాలి. వాస్తవాలు లేకుండా నేను ఏది మాట్లాడను. రెండు లక్షల కోట్ల రూపాయల అప్పు దేనికి ఖర్చు చేశారో శ్వేత పత్రం విడుదల చెయ్యాలి. భద్రాచలంలో రాముడు మునిగిపోతుంటే తెలంగాణలో ఉన్న బీజేపీ ఎంపీలకు చీమ కుట్టినట్లు లేదు. ప్రజా భవన్‌లో చంద్రబాబుకు హైదరాబాద్ బిర్యాని తినిపించి బనకచర్ల ప్రాజెక్ట్ కట్టుకోండి అని రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. కలలో కూడ తెలంగాణకు కేసీఆర్ అన్యాయం చేయరు. రేవంత్‌రెడ్డి, చంద్రబాబు ఇద్దరు ప్రజా భవన్‌లో కలిసినప్పుడే గోదావరి జలాలను ఏపీకి రేవంత్ రెడ్డి కట్టబెట్టిండు" అంటూ కవిత చెప్పుకొచ్చారు.

# సోషల్ మీడియా వివరాలు ఇవ్వకపోతే వీసా రద్దు!




మన సాక్షి గొంతుక డెస్క్ వీసా అభ్యర్థులకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారీ షాకిచ్చారు. వీసా అప్లయి దారులు వారి సోషల్ మీడియా అకౌంట్ల వివరాల్ని బహిర్గతం చేయాల్సి ఉంటుంది.లేదంటే సదరు అభ్యర్థుల వీసా క్యాన్సిల్ చేసే దిశగా చర్యలకు ఉపక్రమించారు. తద్వారా సోషల్ మీడియా అకౌంట్లలో వీసా అప్లయి దారులు ఏ మాత్రం నెగిటీవ్ అనిపించినా అలాంటి వారు అమెరికాలోకి అడుగు పెటట్టడం అసాధ్యం అవుతుంది.అమెరిక అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం వీసాల మంజూరుపై ఆంక్షల్ని మరింత కఠినతరం చేసింది. వీసాల మంజూరులో పారదర్శకతను పాటిస్తూ వీసా అభ్యర్థుల గుణగణాల్ని పరిశీలిస్తోంది. ఇందులో భాగంగా అమెరికా కొత్త వీసా నిబంధనల్ని అమల్లోకి తెచ్చింది.

# బోనాల సందడి షురూ..

మన సాక్షి గొంతుక డెస్క్ గోల్కొండ జగదాంబిక ఆలయం నుంచి బోనాల సంబరాలు మొదలయ్యాయి. ఆడపడుచులు బోనాలను అమ్మవారికి సమర్పించి.. తమను సల్లంగా చూడమని వేడుకుంటున్నారు. ఇందులో భాగంగానే గోల్కొండ జగదాంబిక అమ్మవారు, ఎల్లమ్మ తల్లికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బోనం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.అదేవిధంగా ఎంపీ ఈటల రాజేందర్ కూడా గోల్కొండ జగదాంబిక ఆలయంలో అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే అభివృద్ధి



మన సాక్షి గొంతుక డెస్క్ 'డబుల్ ఇంజిన్ సర్కార్' కేవలం పదం కాదని, డబుల్ పవర్ ఉంటేనే ప్రాజెక్టులు వేగంగా పూర్తవుతాయని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఎన్డీఏ ఉన్నన్ని రోజులు అభివృద్ధి కొనసాగుతుందన్నారు2035 నాటికి 35 లక్షల మంది పర్యాటకులు అఖండ గోదావరికి వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. 2027 పుష్కరాల నాటికి పనులు పూర్తయ్యేలా ప్రణాళికలున్నాయని పవన్ వివరించారు



# వచ్చే 4రోజులు భారీ వర్షాలు

మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు చురుకుగా మారడంతోపాటు బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా బుధవారం భారీ వర్షాలు కురిశాయని భారత వాతావరణశాఖ గురువారం ఒక ప్రకటన తెలిపింది.

### మేఘన్న అభయస్తం భరోసా మృతురాలు
## కుటుంబానికి ఆర్థిక సాయం....



ఖిల్లా ఘనపూర్ మండల్ జూన్ 2(మన సాక్షి గొంతు క ):వనపర్తి జిల్లా కేంద్రంలో 16 వ వార్డు కు చెందిన బండ సుగుణమ్మ గారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి వనపర్తి పట్టణంలో 16 వ వార్డుకు చెందిన బండ సుగుణమ్మ గారు ఈరోజు మరణించడం జరిగింది స్థానిక నాయకులు ఆవుల రాజు గారు వనపర్తి %మీాూ% తూడి మేఘారెడ్డి కి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షుడు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. కార్తీక్ ఈశ్వర్ గౌడ్ భూపేష్ రాజేష్ అందరూ కలిసి మరణించిన బండ సుగుణమ్మ గారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది

## పేదల సొంతింటి కల నెరవేర్చిన కాంగ్రెస్...





ఖిల్లా ఘనపూర్ మండల్ జూన్ 26 (మన సాక్షి గొంతు క ): భూమి పూజ చేసి ఇందిరమ్మ ఇండ్ల నూతన నిర్మాణాలకు శ్రీకారం 1 వ వార్డ్ రాయి గడ్డతెలంగాణ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం చేపట్టిన పేదింటి కళ నెరవేర్చడమే లక్ష్యంగా నూతన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి నేడు లబ్ధిదారురాలు మహమూద్, రామకృష్ణ,ఇంటికి భూమి పూజ చేసి ముగ్గుపోసి నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. అర్హులైన పేదలకు ఇండ్లు మంజూరు చేసిన వనపర్తి ఎమ్మెల్యేతూడి మేఘా రెడ్డి కికాంగ్రెస్ ప్రజా ప్రభుత్వనికిలబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మాజీ కౌన్సిలర్ చుక్క రాజుకు లబ్ధిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారుకార్యక్రమంలో పాల్గొన్నవారు వార్డ్ ఆఫీసర్ తనుశ్రీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోయ మురళి, వంశ మౌని మోహన్, నరేష్, కిరణ్, సోషల్ మీడియా ఇంచార్జ్ నందిమల్ల కిషోర్, పోలేపల్లి మోహన్ రాజ్, సుగురు భాస్కర్, టీ ఎం ఆర్ యూత్ నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

### ఘనంగా శాకంబరీ అమ్మవారికి ప్రత్యేక పూజలు



ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధిరాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఆర్యవైశ్య ఆషాడమాస సందర్భంగా ఈరోజు ఆషాడశుద్ధ పాద్యమి రోజున చందా విజయకుమార్ సుజాత ఇంట్లో శాకంబరీ అమ్మవారి యొక్క పూజా కార్యక్రమం లలితా సహస్రనామ పారాయణము మరియు గోరింటాకు ఆర్యవైశ్య మహిళలందరూ కలిసి గోరింటాకు ఉత్సవం జరుపుకున్నారు. తీర్థప్రసాద వితరణ జరిగినది.

## ఎమ్మార్పీఎస్ చిలుకూరు నూతన గ్రామ కమిటీ ఎన్నిక





మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి(మంద అశోక్) మధిర మండలంలోని కొత్త చిలుకూరు గ్రామంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని నూతన గ్రామ కమిటీల ఎన్నికలో భాగంగా ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక సమావేశం మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మేకల రాజా మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెస్ ఎఫ్ మండల అధ్యక్షుడు వేల్పుల పవన్ కళ్యాణ్ మాదిగ,ఎమ్మార్పీఎస్ నాయకులు పల్లెపోగు స్వామి మాదిగ యిర్మియ మాదిగపాల్గొని నూతన గ్రామ కమిటీని ఎన్నిక చేయడం జరిగింది. తదనంతరం మాట్లాడుతూ జులై 7న జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ నూతన కమిటీ ఎన్నికలో ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులుగా చాట్ల ఈశ్వరయ్య మాదిగ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు చాట్ల దాస్ మాదిగ మారబత్తుల ప్రసాద్ మాదిగ చాట్ల దేశంగారావు మాదిగ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి వెన్నెముకైనా రైతును గుండెల్లో పెట్టుకోని
## చూసుకుంటున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం





ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధిముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి రైతు భరోసా నిధులు విడుదల చేయడంతో ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఆవునూర్ మరియు తెర్లుమద్ది గ్రామంలో రైతులతో కలిసి సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పార్టీ అన్నారు. ఆనాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి నుండి ఈనాటి రేవంత్ రెడ్డి వరకు రైతులకు బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేయాలని లక్ష్యంతోటే కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతుంది అన్నారుబి కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన సంవత్సర కాలంలోనే రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తాము అని మాట ఇచ్చి చేసి చూపించాము అన్నారు. రాష్ట్రంలోని దాదాపు 30 లక్షల వరకు రైతుల యొక్క దాదాపు 25 వేల కోట్ల వరకు రుణాలు మాఫీ అయ్యాయి అన్నారుబిఅలాగే రైతు భరోసా కింద పంట పెట్టుబడి సహాయం ఇంతక ముందు ప్రభుత్వం ఇచ్చినట్లు గా రాళ్ళ కు గుట్టలకు వెంచర్స్ కి రోడ్లకు కాకుండా పండించే ప్రతి రైతుకు లబ్ధి చేకూర్చాలి అనే ఉద్దేశంతో వ్యవసాయ అధికారులతో మళ్లీ సర్వే చేయించి కేవలం పంట పండించే రైతులకు మాత్రమే రైతు భరోసా నిధులు విడుదల చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారుబిసన్న వడ్లు పండిస్తే క్వింటాలకు 500 చొప్పున బోనస్ చెల్లించడం ఇలాంటి రైతులకు మేలు చేసే కార్యక్రమాలు ఎన్నో చేపట్టడం గర్వకారణం ఈ ఘనత దేశంలో కేవలం తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీకే దక్కింది అన్నారుబి సబ్సిడీలో రైతులకు వ్యవసాయ పనిముట్లు అందించే పథకాన్ని ఆనాడు కాంగ్రెస్ పార్టీ తెస్తే బిఆర్ఎస్ దాన్ని బొంద పెట్టి కేవలం వారి కార్యకర్తలకు లబ్ధి చేకూర్చేలా సబ్సిడీ ట్రాక్టర్లను ఇచ్చింది కానీ ఇప్పుడు మళ్ళీ ఆ పథకాన్ని తీసుకురావాలనే ఆలోచన మొన్న జరిగిన క్యాబినెట్ లో చేయడం హర్షించదగ్గ విషయం అన్నారుబికాంగ్రెస్ పార్టీ ఈ విధంగా ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేస్తూ అటు సంక్షేమం ఇటు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ తెలంగాణ రైసింగ్ నెంబర్ 1 విజన్ 2047 తో ముందుకు వెళుతుంటే ఇది ఓర్వలేని బీఆర్ఎస్ నేతలు వారి స్థాయి నీ మరచి అహంకారంతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు అన్నారు మళ్ళీ ఇంకోసారి కాంగ్రెస్ పార్టీ పైన గాని మా నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి పైన కానీ ఇష్టానుసారంగా మాట్లాడితే నాలుక చీరేస్తాం అని ఘాటుగా హెచ్చరించారుబిఈ కార్యక్రమంలో ఆవునూర్ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తుల నవీన్ తెర్లుమద్ది గ్రామ శాఖ అధ్యక్షులు మామిండ్ల శ్రీకాంత్ జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు ఆవునూర్ మరియు తెర్లుమద్ది గ్రామ ప్రజలు రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారుబి



## వీడిన సర్వేయర్ తేజేశ్వర్ హత్య కేసు
## 8 మంది నిందితులు అరెస్టు



గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ మన సాక్షి గొంతుకకారు, 2-ఎరుకలి కొడవల్లు,1 కత్తి, రూ 1,20,000 రూపాయల నగదు స్వాధీనం 10 మొబైల్ ఫోన్ లు, జీపీఎస్ ట్రాకర్ స్వాధీనం తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టించిన నవ వరుడు తేజేశ్వర్ హత్య కేసు ను జోగులాంబ గద్వాల జిల్లా పోలీసులు చేధించారు. తన అక్రమ సంబంధానికి అడ్డువస్తున్నాడని కట్టుకున్న భార్య ఐశ్వర్య, ప్రియుడు తిరుమల్ రావు కలిసి తేజేశ్వర్ ను సుఫారీ గ్యాంగ్ తో మర్డర్ చేయించినట్లు పోలీసులు దర్యాప్తులో తేలింది. దీంతో 8మంది నిందితులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస్ రావు గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వెల్లడించారు.



### తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా
### ఎం ఆర్ పి ఎస్ నూతన కమిటీల ఎన్నిక...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 26 హైదరాబాద్ పెద్దాపూర్ గ్రామంలో ఎం ఆర్ పి ఎస్ సమావేశం మండల అధ్యక్షులు నద్దునూరి రఘు మాదిగ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్చార్జి కందుకూరి సోమన్న మాదిగ , ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులుగద్దల సుకుమార్ మాదిగలు హాజరై మాట్లాడడం జరిగింది. అనంతరం గ్రామ నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.ఎం ఆర్ పి ఎస్ కమిటీఅధ్యక్షులు గా ఎలుకటి అనిల్ మాదిగ ప్రధాన కార్యదర్శులు తుడుం రమేష్ మాదిగ కొమ్ము ప్రవీణ్ మాదిగ ఉపాధ్యక్షులు : ఎలుకటి రవి మాదిగ ఉపాధ్యక్షులు : తుడుం స్వామి మాదిగ కార్యదర్శి : కొమ్ము కరుణాకర్ మాదిగ సహాయ కార్యదర్శి : ఎలుకటి ప్రవీణ్ మాదిగ ప్రచార కార్యదర్శి కొలగాని రవి మాదిగ కోశాధికారి మిట్టపల్లి రాజు మాదిగ గౌరవ సలహాదారు కొమ్ము భద్రయ్య మాదిగ కార్యవర్గ సభ్యులు సిలువేరు గోపి మాదిగ ,ఎలుకటి రవి మాదిగ ,కుక్కమూడి కుమారస్వామి మాదిగ ,మిట్టపల్లి సతీష్ మాదిగ ,ఎలుకటి రాజు మాదిగ ,కోడెపాక బాబు మాదిగ ,కొంగరి రాజు మాదిగ ,కొమ్ముల సూరయ్య మాదిగ.సమావేశం అనంతరం వచ్చిన ముఖ్య అతిథులకు శాలువాలతో సన్మానించడం జరిగింది.ఈ సమావేశంలో ...కొమ్ముల సురేష్ మాదిగ మండల కార్యదర్శి ,మిట్టపల్లి రాజు మాదిగ ,కొమ్ముల రవి మాదిగ ,కొమ్ముల బాబు మాదిగ , ఎలుకటి దిలీప్ మాదిగ ,కొమ్ముల కుమారస్వామి మాదిగ మరియు తదితరులు పాల్గొన్నారు.

## చత్రపతి సాహు మహారాజుకు నివాళి అర్పించిన బీఎస్పీ



మన సాక్షి గొంతుక గద్వాల్ జిల్లా ప్రతినిధిజోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లను అమలు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపొగు రాంబాబు మరియు గద్వాల్ అసెంబ్లీ అధ్యక్షులు బండారి %ం% రాజ అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయం లో గురువారం రిజర్వేషన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు రిజర్వేషన్ల పితామహుడు ఛత్రపతి సాహు మహారాజ్ 151వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వము జనాభా లెక్కలను చేపట్టి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లను కల్పించాలన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లను అమలు చేపట్టిన అనంతరం స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ లను విడుదల చేయాలన్నారు. రిజర్వేషన్లను పెంచకుండా కాలయాపన చేయడం తగదని అన్నారు.%జుఔూ% రిజర్వేషన్లను 10 శాతానికి పెంచిన కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ.. బీసీలకు ఎందుకు రిజర్వేషన్లను పెంచడం లేదన్నారు. భారత రాజ్యాంగంలో ప్రవేశపెట్టిన రిజర్వేషన్లను పరోక్షంగా కేంద్ర ప్రభుత్వము రద్దు చేయాలని కుట్రలు పడుతుందన్నారు. దేశంలోని బహుజన %దీత్తుఎశ్రీ% కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కుట్రలను ఎప్పటికప్పుడు పసిగడుతుందన్నారు.ఈ కార్యక్రమం లో గద్వాల్ మండలం అధ్యక్షులు గుర్రం గడ్డ శివ, ఉత్తనూరు దాసు, ఎర్రవల్లి మండలం అధ్యక్షులు ధర్మవరం రాముడు, దేవేందర్, గజేంద్ర, గోపాల్, షరీఫ్ పాల్గొన్నారు




## శంషాబాద్‌లో రైతు సంబరాలు

శంషాబాద్, జూన్ 26:(మన సాక్షి గొంతుకరాష్ట్రవ్యాప్తంగా రైతుల ఖాతాల్లోకి రూ. 9 వేల కోట్లు నేరుగా జమచేసిన పంట పెట్టుబడి సాయం రైతుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు గౌరవం కలిగించేలా తీసుకున్న ఈ నిర్ణయంతో శంషాబాద్ మండలంలో రైతు సంబరాలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ మాట్లాడుతూ,"మాటలకంటే చేతలే గొప్పవి. మట్టివాడికి గౌరవం ఇచ్చే పాలన ఇది. రైతన్నను దయనీయం కాదు, దైవం అనే భావనతో ముందడుగు వేసింది ఈ ప్రభుత్వం" అని స్పష్టం చేశారు.శంషాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంజయ్ యాదవ్ మాట్లాడుతూ,"రైతన్న కష్టానికి ప్రభుత్వ మద్దతే గట్టి భరోసా. ఇదే నిజమైన రైతు పాలన" అని అభిప్రాయపడ్డారు.అనేక గ్రామాల నుంచి వచ్చిన రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొని, ఖాతాలోకి వచ్చిన నిధులు తమకు గొప్ప ఉరటనిచ్చాయని తెలిపారు. అప్పులు తీర్చేందుకు మార్గం కనిపించిందని, పంటల కోసం ధైర్యంగా ముందడుగు వేయగలిగినందుకు ఆనందం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో బొబ్బిలి శేఖర్, సులోచన, గణేష్ నాయక్, కారుకొండ రమేష్, నరసింహ ముదిరాజ్, రవీందర్ నాయక్, నేరటి నరసింహ, శేఖర్ గుప్తా, భాస్కర్ రెడ్డి, రాముల నాయక్, బిర్లా కృష్ణ, లింగం గౌడ్, మల్లేశ్ యాదవ్, ఉమా మహేశ్వర్, శ్రీనివాస్ యాదవ్, రాకేష్, పాండు యాదవ్, ప్రభాకర్, ఇంద్రసేన, ఇమ్రాన్, అభిషేక్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.వేదిక నిండా "జై రైతన్న %-% జై పాలన" నినాదాలు మార్మోగాయి. గ్రామీణ జీవితం కొత్త ఉత్సాహంతో ఉత్సవాల వాతావరణాన్ని తలపించింది.

# గోల్కొండలో జగదాంబికా అమ్మవారి ఆషాడ బోనాల జాతర...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 26 హైదరాబాద్ గోల్కొండ ఆషాడ బోనాలు ప్రారంభమయ్యాయి. అమ్మవారికి బోనం సమర్పించేందుకు హైదరాబాద్ నలుమూలల నుండి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. రంగారెడ్డి వికారాబాద్ ఇతర జిల్లాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో కోటకు చేరుకున్నారు. గోల్కొండ కోట చుట్టూరా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పకడ్బందీ



చర్యలు చేపట్టారు. కళాకారులు పోతురాజులు జోగిని నృత్యాలతో గోల్కొండ వద్ద సందడి వాతావరణం నెలకొంది. బోనాలు ఈ జాతర వెనక పెద్ద చరిత్రనే ఉంది నగరాన్ని కాపాడిన అమ్మవారికి కృతజ్ఞతగా ప్రజలు బోనాలు సమర్పిస్తూ వస్తున్నారని గత చరిత్ర 18వ శతాబ్దంలో



హైదరాబాదులో ప్లేగు వ్యాధి వచ్చి వేలాది మందిని పొట్టన పెట్టుకున్న మహమ్మారి నుంచి కాపాడాలని భక్తులు తల్లిని వేడుకున్నారని ప్రతి సంవత్సరం ప్రత్యేక భోనం సమర్పిస్తామని మొక్కుబడి ఇచ్చారని అదే ఏడాది వ్యాధి నయం కావడంతో ప్రతి సంవత్సరం బోనాలు చేస్తున్నట్లు చరిత్ర చెబుతుంది. ఆషాడం బోనాల సందర్భంగా అమ్మవారికి భక్తులు తొమ్మిది వారాలపాటు ప్రతి గురు ఆదివారాలు పూజలు నిర్వహిస్తారు. గోల్కొండ కోట జగదాంబిక మహంకాళి అమ్మవారి ఆలయంలో గురువారం నుండి పూజలు ప్రారంభమయ్యాయి. మొదటి పూజకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రులు అమ్మవారి పట్టు వస్త్రాలను సమర్పించారు. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన దేవత విగ్రహం ఊరేగింపులో పాల్గొంటుంది. తెలంగాణ స్పీకర్ ప్రసాద్ కుమార్ మంత్రులు పొన్నం ప్రభాకర్ కొండ సురేఖ అమ్మవారికి తొలి బోనం నైవేద్యంగా ఇచ్చారు. మేయర్ విజయలక్ష్మి రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ సిపి సివి ఆనంద్ అధికారులు కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలందరూ క్షేమంగా ఉండాలని కోరుకున్నట్లు ఆమె తెలిపారు. తెలంగాణ సంప్రదాయాలు సంస్కృతి మన జీవితంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆమె అభిప్రాయపడ్డారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రోహిన్ రెడ్డి పోతురాజులతో కలిసి తీన్మార్ డాన్స్ వేసి భక్తుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ తొలి బోనానికి సంగారెడ్డి మేడ్చల్ రంగారెడ్డి వికారాబాద్ హైదరాబాద్ ప్రాంతాల నుండి ప్రజలు తండోపతండలుగా కదలి వచ్చారు.



## ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం : చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి

మన సాక్షి గొంతుక జూన్ 26 మేడ్చల్ మల్కరి జిల్లా ప్రతినిధి : ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చే ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు, సంబంధిత అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి అన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి శ్రీనివాస్ నగర్ ఫేస్-3 లో మంచినీటి, డ్రైనేజీ సమస్యతో ఇబ్బంది పడుతున్నామని స్థానిక ప్రజలు బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డికి తెలియజేశారు. వెంటనే స్పందించిన ఆయన కాలనీ వాసులతో కలిసి కాలనీలో పర్యటించి కాలనీలో ఉన్న సమస్యల యొక్క వివరాలను అడిగి తెలుసుకొన్నారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని సంబంధిత వాటర్ వర్క్స్ అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను వింటూ తక్షణమే స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రవి, శ్రవణ్ బోస్, అలివేలు, సంపత్, సురేందర్, సుధాకర్, నారాయణ, శ్రీనివాస్, చక్రి, ఎశ్వంత్, శివ శంకర్, మహేష్, రామ్మూర్తి, నోముల శ్రీనివాస్, జగన్, రామకృష్ణ, అప్పారావు, అనురాధ, పద్మావతి, నారాయణ, సోను, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు ఓ వరం : హన్మంత్ రెడ్డి

మన సాక్షి గొంతుక, జూన్ 26 : మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎంతో మంది నిరుపేదలు వైద్య సేవలు పొందుతున్నారని, నిరుపేదలకు సీఎం సహాయనిధి ఓ వరంలా మారిందని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ పరిధిలోని పలువురు ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి కొరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డిని సంప్రదించారు. వారు వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధిని మంజూరు చేయించారు. గురువారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 129 డివిజన్ సూరారం వాసులు కె.సయమ్మా రూ.60,000, తొండం పోచమ్మ రూ రూ. 30,000, 130 డివిజన్ సుభాష్ నగర్ వాసులు ఎర్రవెల్లి సంజీవ్ రెడ్డి రూ. 60,000, సోమన్నగారి సాకేత్ రెడ్డి రూ. 29,000, కొంపల్లి మున్సిపాలిటీ వంకాయల కోమల దేవి రూ 25,000, 128 డివిజన్ వల్లభాయ్ పటేల్ నగర్ రూ 60,000 మంజూరి పత్రాలను హన్మంత్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అవిజె జేమ్స్, మాజీ కార్పొరేటర్ పల కృష్ణ, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, పండరి రావు, సంతోష్ ముదిరాజ్, ఎండి లాయక్, ఎండి అంజాద్, సయ్యద్ షఫీ, సురేందర్ రెడ్డి, ఎండి గఫ్ఫార్, అజయ్, తులసి రెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా



స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 26, (మనసాక్షి గొంతుక) : స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. గురువారం చిల్పూర్ మండలంలోని మల్కాపూర్ గ్రామంలో 16 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనం, చిన్న పెండ్యాలలో 10 లక్షలతో రెడ్డి కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ పనులకు మాజీ ఉపముఖ్య మంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కడియం కావ్య శంకుస్థాపన చేసి భూమిపూజ చేశారు. ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ సంవత్సర కాంగ్రెస్ పాలనలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి 800 కోట్ల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ఐదు గ్రామాలకు ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, చిన్న పెండ్యాల గ్రామంలో జాతీయ రహదారిపై సెంట్రల్ లైటింగ్, జనగామ నుండి కరుణాపురం వరకు సర్వీస్ రోడ్డు పనులకు మంజూరైనట్లు పేర్కొన్నారు. మాకు రాజకీయ జన్మనిచ్చిన స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి కృషి చేస్తామని అన్నారు. దేవునూర్ గుట్టలను ఏకో టూరిజం పార్క్ గా అభివృద్ధి చేయడంతో పాటు స్టేషన్ ఘనపూర్ లో లెదర్ పార్క్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతిగా దేశ చరిత్రలోనే నిలిచిపోయిందని అన్నారు. రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని కొనియాడారు. రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులపై ఉన్న చిత్తశుద్ధితో పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయడంతో పాటు, రైతులు పండించిన సన్నధాన్యం క్వింటాకు 500 రూపాయల బోనస్ ను అందించింది తెలంగాణ ప్రభుత్వమే అన్నారు. రైతుల కోసం ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసాను ఎకరాకు 6 వేలకు పెంచుతూ, 9 రోజుల్లో 9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసి ప్రభుత్వం రికార్డు నెలకొల్పిందన్నారు. గత పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ రాష్ట్ర వనరులను దోచుకుని భూకబ్జాలకు పాల్పడిందని విమర్శించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని విర్రవీగిన వారు ఈరోజు కాళేశ్వరం, ఫార్ములా ఈ-రేస్ కేసుల్లో ఈసీబీ, ఈడీ చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. రాష్ట్రాన్ని అన్నిరకాలుగా దోచుకుతిని అప్పులపాలు చేసిన వాళ్లే ఈరోజు నోరు నెత్తిన పెట్టుకొని మాట్లాడుతున్నారని కడియం తెలిపారు. ఈకార్యక్రమంలో చిల్పూరుగుట్ట దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు. కాంగ్రెస్ నేతలు మామిడాల లింగారెడ్డి, తాళ్లపల్లి సమ్మయ్య గౌడ్, మామిడాల యాదవరెడ్డి, తాళ్లపల్లి సంపత్ గౌడ్, గజ్జెల దామోదర్, వెంకట్ రెడ్డి గడ్డమీది సురేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## తల్లి వేధింపులే హత్యకు దారి తీశాయి.. బాలానగర్ డిసిపి సురేష్ కుమార్



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 26 హైదరాబాద్ జీడిమెట్లలో తల్లిని ప్రియుడుతో కలిసి హత్య చేసిన కేసులో బాలానగర్ డిసిపి సురేష్ కుమార్ సరికొత్త వివరాలు వెల్లడించారు. మృతురాలి పెద్ద కూతురు ఏడవ తరగతి చదువుతుండగానే తన తల్లిపై పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇచ్చిందని తన తల్లి వేధింపులకు తట్టుకోలేనని కంప్లైంట్ లో పేర్కొందని తనను హెూం కు తరలించాలని వేడుకున్న నేపథ్యంలో హెూమ్ లో కూడా సంవత్సరకాలం ఉన్నట్లు డిసిపి సురేష్ కుమార్ పేర్కొన్నారు. హెూం నుండి బయటకు వచ్చాక తను ప్రేమించిన వ్యక్తిని మొదట అంగీకరించిన తల్లి తర్వాత ఆమె ప్రియుడు శివను డబ్బు కోసం బ్లాక్ మెయిల్ చేసినట్లు విచారణలో తేలిందని దీంతో తల్లి వేధింపులు భరించలేకనే ప్రియుడు శివతో కలిసి హత్య చేసినట్లు ప్రియురాలు ఒప్పుకుందని డీసీపీ సురేష్ కుమార్ మీడియా కి వెల్లడించారు. ముగ్గురు నిందితులు తమ ఆధీనంలో ఉన్నారని విచారణ అనంతరం రిమాండ్ కు తరలిస్తామని డిసిపి సురేష్ కుమార్ వెల్లడించారు.

## ఆర్డీవో ని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు





ఖిల్లాఘనపూర్‌మండల్ జూన్ (మనసాక్షిగొంతుక):వనపర్తి జిల్లా కేంద్రంలో గురువారం రోజు వనపర్తి ఆర్డీవో సుబ్రహ్మణ్యం గారిని మర్యాదపూర్వకంగా కలిసి. సమస్యలలో ఉన్న దళితుల భూముల గురించి చర్చించిన వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు. దానికిగాను ఆర్డీవో సుబ్రహ్మణ్యం గారు సానుకూలంగా స్పందించారు. నూతన వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు. చింతకుంట విశ్వం బాబు, ద్యారపోగు వెంకటేష్, మాదారి భోజ రాజు, జి వెంకటేష్ అందరూ కలిసి ఆర్డీవో సుబ్రహ్మణ్యం గారికి శాలువా కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది

## గోల్కొండ లో ఆషాడ బోనం సమర్పించిన ఎమ్మెల్సీ కవిత...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 26 హైదరాబాద్ గోల్కొండ లో అంగరంగ వైభవంగా ఆషాడ బోనాలు ప్రారంభమయ్యాయి. తెలంగాణ సాంప్రదాయానికి సంస్కృతికి ప్రతిగా నిలిచే బోనం సమర్పణలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గోల్కొండ జగదాంబిక అమ్మవారికి బోనం సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేసిన కవిత మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలపై అమ్మవారి దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నట్లు ఎమ్మెల్సీ కవిత తెలిపారు.

మన సాక్షి
గొంతుక

శుక్రవారం 27
జూన్ 2025

## బి ఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్

# యాదవ్ పిలుపు మేరకు....



ఖిల్లా గన్పూర్ మండల్ 26 జూన్ (మన సాక్షి గొంతు క ):బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ పిలుపు మేరకు... పెద్దమందడి మండల కేంద్రంలోని బలిజపల్లి, జంగమ్మయిపల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను అలాగే ఖిల్లా ఘనపూర్ హై స్కూల్ ప్రైమర్ స్కూల్, గర్ల్స్ హై స్కూల్. సోలిపూర్ హైస్కూల్, మానజి పేట హై స్కూల్ లను సందర్శించి అక్కడ ఉన్నటువంటి విద్యార్థులను ప్రభుత్వం నుండి దుస్తువులు, పాఠ్యపుస్తకాలు సరిగ్గా అందుతున్నాయో లేదో మరియు మధ్యాహ్నం భోజనం గురించి పాఠశాల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది... ఆ సందర్భంగా కొన్ని స్కూళ్లలో చేర్స్ అందుబాటులో లేవని సైన్స్ ల్యాబ్ లో సరైన పరికరాలు అందుబాటులో లేవని మరియు గణపురం స్కూల్లో మ్యాస్ టీచర్ అందుబాటులో లేరని విద్యార్థులు తెలిపారు... పాఠశాలలో నిర్మాణంలో ఉన్నటువంటి తరగతి గదులు పూర్తిస్థాయిలో నిర్మాణం చేయాలని అన్నారు.... అనంతరం పాఠశాలలోని స్టోర్ రూమ్ ను పరిశీలించడం జరిగింది. పాఠశాలను సందర్శించిన వారిలో మాజీ వైస్ ఎంపీపీ శేఖర్, లక్ష్మణ్ గౌడ్, శివప్రసాద్ గౌడ్ నావాజ్ షరీఫ్, ప్రతాప్ పోలిశెట్టి తదితరులు ఉన్నారు...

## ముదిరాజులకు ప్రాధాన్యత కల్పించిన

# ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు.



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 26 హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజులకు ప్రాధాన్యత ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ముదిరాజులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పొట్లకాయల వెంకటేశ్వర్లు ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో క్యాబినెట్ బాధ్యతలు తీసుకున్న వాకిటి శ్రీహరి ముదిరాజ్ శుభాకాంక్షలు అభినందనలు తెలియజేసిన నిజామాబాద్ ముదిరాజ్ సంఘం నాయకులు గోపి ముదిరాజ్ గంగాధర్ ముదిరాజ్ ముదిరాజ్ జాతీయ ఎగ్జిక్యూటివ్ నెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్లు ముదిరాజ్ నిజాంబాద్ జిల్లా ముదిరాజ్ సంఘం నాయకులు కార్యకర్తలు వాకిటి శ్రీహరి ముదిరాజ్ కు ఘనంగా శాలువతో సన్మానించి అభినందనలు తెలిపిన నిజామాబాద్ ముదిరాజ్ సంఘం నాయకులు సభ్యులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలు ప్రజలకు తెలియజేయాలి పాండురంగారెడ్డి

### కాంగ్రెస్ పార్టీ అంటేనే....పేదోడి కళ్ళల్లో ఆనందం

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరంనియోజకవర్గం మహేశ్వరం మండలం ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి సూచన మేరకు పోంరడ్ల గ్రామ కమిటీని కస్టర్ కన్వీనర్ కంబాలపల్లి మదన్ పాల్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి కస్టర్ సభ్యులు ప్రకటించిన అనంతరం రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి. కన్వీనర్ మదన్ పాల్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తామని హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత గడిచిన 17 మాసాలలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ సేవలు 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచడం, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, రేషన్ కార్డుల మంజూరు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే వంట గ్యాస్ పంపిణీ, రైతుల రుణమాఫీ, రైతు భరోసా, తదితర పథకాలను అమలు చేస్తున్నది. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఉద్యోగాల భర్తీ, బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ అమలు చేయడంతో పాటు పలు అభివృద్ధి పనులు చేస్తున్నా.. జరుగుతున్నా. ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న అసత్య అరోపనలను తిప్పికొట్టాడంలో, బిఅర్ఎస్ ప్రభుత్వం గత పది సంవత్సరాలలో జరిగిన దోపిడీ తెలంగాణ రాష్ట్రానికి చేసిన తీరని అన్యాయాన్ని, ఆర్ధిక,సంక్షోభాన్ని వివరించడం లో, కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తున్న సంక్షేమ అభివృద్ధి పట్ల ప్రజలకు విడమర్చి చెప్పడంలో విఫలంకాకుండా సంస్థా గతంగా నాయకులకు అవగాహన కలిపిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థులను గెలిపించేలా కార్యకర్తలు సంసిద్ధం చేస్తున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కస్టర్ సభ్యులు,బూసమోని యాదయ్య,బండ వేణుగోపాల్,బొక్క సంజీవరెడ్డి, పాండు,ప్రభాకర్,పస్పులత తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ 12 మండల మహాసభను

# జయప్రదం చేయండి

### పి దేవేంద్ర గౌడ్ సిపిఐ మహేశ్వరం మండల సహాయ కార్యదర్శి



మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వర%శీ% మండలం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 12వ మండల మహాసభ మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో ఎస్ వి జె కన్వెన్షన్ హాల్లో నిర్వహించడం జరుగుతుంది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, మహేశ్వరం నియోజకవర్గ కార్యదర్శి బి దత్తు నాయక్, మండల కార్యదర్శి పల్నాటి యాదయ్య, కందుకూరు మండల కార్యదర్శి కే రాజు తదితరులు హాజరవుతున్నారు. ఈ మహాసభలో ప్రజా సమస్యలు కార్మికుల సమస్యలు చర్చించి నిర్ణయాలు తీసుకుంటారు కావున ఈ మహాసభలలో ప్రతినిధులు పాల్గొని జయప్రదం చేయగలరని కోరారు.

# బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణం ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 26 హైదరాబాద్ బల్కంపేట నందు కొలువుదీరిన ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవం జులై 1న జరగనుంది. ఈ మహోత్సవ వేడుకకు మాజీ మంత్రి సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు బల్కంపేట ఎల్లమ్మ వేద పండితులు ఆలయ అధికారులు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ఎల్లమ్మ కళ్యాణం దృష్ట్యా ఆలయ పరిసర ప్రాంతాలు శుభ్రతతో కూడిన విధంగా అలాగే వివిధ ప్రాంతాల నుండి వేలాదిగా వచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకొని అన్ని రకాల ఏర్పాట్లను చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించాలని ఆయన అన్నారు. తప్పకుండా కళ్యాణ మహోత్సవానికి హాజరవుతారని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.

# కాంగ్రెస్ విధించిన ఎమర్జెన్సీ పై సెమినార్ ఆహ్వానం



మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రం "భారతదేశంలో అత్యవసర పరిస్థితుల పై ప్రభావం – చరిత్ర, పాఠాలు, మరియు భవిష్యత్ దృక్కోణం" అనే అంశంపై ఒక ప్రత్యేక సెమినార్‌ను బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ అధ్యక్షతన నిర్వహిస్తున్న తేదీ: 27/6/2025సమయం: మద్యానం 4.00 గంటలకుస్థలం: ఎమ్మెస్ గార్డెన్ ఫంక్షన్ హాల్ తొండుపల్లి ముఖ్య వక్తలు :1. భూపతి రాజు శ్రీనివాస వర్మ కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి 2. పొంగులేటి సుధాకర్ రెడ్డి బీజేపీ కర్ణాటక తమిళనాడు ఇంచార్జ్ 3. ఆకుల విజయ రాష్ట్ర బీజేపీ కార్యదర్శి పాల్గొంటున్నారు. కావున ఈసదస్సులో అందరూ తప్పకుండా పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాము.బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగిరాజ్‌భూపాల్‌గౌడ్‌టీ.యాదిష్ మండల్ భారతీయ జనతా పార్టీ బిజెపి అధ్యక్షులు.

# రైతు భరోసా నిధుల జమపై సీఎం రేవంత్‌కు పాలాభిషేకం

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండలం చిన్న తుప్పర గ్రామంలో.. ముఖ్యమంత్రి చిత్రపటానికి




పాలాభిషేకం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి మహేశ్వరం మండలంలోని చిన్న తుప్పర గ్రామంలో పాలాభిషేకం నిర్వహించడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం ద్వారా రైతుల ఖాతాల్లో నిధులు జమ కావడంతో మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్న లక్ష్మారెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కిహృదయపూర్వక ధన్యవాదాలు.తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య ఆధ్వర్యంలో.నిర్వహించగా,కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి ఆదిల్,రమేష్,రవికుమార్,సతీష్,హరికృష్ణ,రాజు,అశోక్,రాఘవేందర్ తదితరులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## మంచిర్యాల ఏబీవీపీ జిల్లా కన్వీనర్ గా

# లావుడియా అనిల్ కుమార్



మన సాక్షి గొంతుక ప్రతినిధి, రామకృష్ణాపూర్ :జూన్ 26.అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ రాష్ట్ర సమావేశాలు ఈనెల 22 నుండి 25 వరకు ఆర్మూర్ లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాలలో రామకృష్ణాపూర్ ఏబీవీపీ నాయకుడు లావుడియా అనిల్ కుమార్ ను మంచిర్యాల జిల్లా కన్వీనర్ గా నియమించడం జరిగింది. అనిల్ కుమార్ 2022 నుండి విద్యార్థి పరిషత్ కార్యకర్తగా ఉంటూ గతంలో మంచిర్యాల నగర కార్యదర్శిగా పనిచేశారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ... నా పైన ఉన్న నమ్మకంతో మంచిర్యాల జిల్లా కన్వీనర్ గా నన్ను నియమించడం జరిగిందని విద్యార్థి పరిషత్ ఎదుగుదలకు ఎల్లవేళలా తన వంతు పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తానని నన్ను జిల్లా కన్వీనర్ గా ఎన్నుకున్న రాష్ట్ర అధ్యక్షులు జానా రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని తెలిపారు.



## పల పుష్ప అలంకరణకు హాజరైన పిఎసిఎస్ డైరెక్టర్ ఉడుత రాజేందర్..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 26 హైదరాబాద్ నీరుకుళ్ళ గ్రామ వాస్తవ్యులైన కావటి రాజ్ కుమార్ కల్పన పుణ్య దంపతుల కుమార్తెలు కీర్తిక మరియు నిషిక ల పల పుష్ప అలంకరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పి ఎ సి ఎస్ డైరెక్టర్ సోషల్ మీడియా మండల్ ప్రెసిడెంట్ ఉడుత రాజేందర్ నిషిక కీర్తికలను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువులో రాణించి తల్లిదండ్రులకు మరియు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు మానగాని గోపాల్ ఎస్.కె అశోక్ న్యాతకానీ ప్రదీప్ బంధువులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొని నిషిక కీర్తిక లను ఆశీర్వదించారు. అనంతరం విందు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పనికొచ్చే పాలన కావాలి... కార్మికుల బాధలు తీరాలి!

### వెంకటేశ్వర యాచరీస్ కార్మికుల కోసం గళమెత్తిన పానుగంటి పర్వతాలు




వెలిజర్ల, జూన్ 26 (మన సాక్షి గొంతుక ప్రతినిధి):ఫరూక్‌నగర్ మండలంలోని వెంకటేశ్వర యాచరీస్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు ముదురుతున్నాయి. గత పది రోజులుగా సమ్మె చేయడమే కాకుండా సామరస్య పూర్వకంగా ధర్నా చేస్తున్న కార్మికుల డిమాండ్లను యాజమాన్యం పట్టించుకోకపోవడాన్ని ఖండిస్తూ, ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు తీవ్రంగా స్పందించారు."దశాబ్దాలుగా సేవలు అందిస్తున్న కార్మికులకు కనీస వేతనాలు, ఈఎస్ఐ, పీఎఫ్, బోనస్, గ్రాట్యుటీ లాంటి హక్కులు లేకుండా కార్మిక చట్టాలను ఉల్లంఘించడం తగదు. వారి శ్రమను దుర్వినియోగం చేయడం ఆపాలి" అంటూ ఆయన మండిపడ్డారు.ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు ఎం. శ్రీను మాట్లాడుతూ, "కార్మికుల మద్దతుగా మేము పోరాటాన్ని ముమ్మరం చేస్తాం. ప్రభుత్వం, కార్మిక శాఖ అధికారులు తక్షణమే స్పందించాలి" అని తెలిపారు.పానుగంటి పర్వతాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, వెంకటేశ్వర యాచరీస్ యాజమాన్యంపై చర్యలు తీసుకుని కార్మికులకు న్యాయం జరిగేలా చూడాలని గళమెత్తారు."కార్మికులు దేవుళ్లాంటి వారు... వాళ్లకు న్యాయం లభించే వరకూ మా పోరాటం ఆగదు" అంటూ ఆయన హామీ ఇచ్చారు.

# మనస్థాపానికి గురై ఆత్మహత్యాయత్నం..



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి తల్లిదండ్రులు డబ్బులు పంపకపోవడం, ఉద్యోగం పోవడం, విడాకులు వంటి వ్యక్తిగత సమస్యలతో మనస్తాపానికి గురై ఓ యువతి ఆత్మహత్యకు పాల్పడేందుకు ప్రయత్నించింది. ఈ ఘటన శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. ఈ పరిస్థితుల్లో హెూమిక, నార్సింగ్ వైపు నుంచి కొండకల్ వైపు కారును నడిపిస్తూ దాదాపు 7 కిలోమీటర్లు రైలు పట్టాలపై ప్రయాణించింది. ఘటనను గమనించిన రైల్వే సిబ్బంది ఆమెను ఆపేందుకు ప్రయత్నించగా, ఆమె పట్టించుకోకుండా డ్రైవింగ్ కొనసాగించింది. మధ్యలో ఓ వ్యక్తి కారు అడ్డగించేందుకు ప్రయత్నించగా, యువతి ఆయన్ను చాకుతో బెదిరించింది. ఈ పరిణామాలతో రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. లోకోపైలట్ అప్రమత్తమై రైలు ఆపివేయాల్సి వచ్చింది. చివరికి ఓ మూలమలుపు వద్ద కారు నిలిచిపోయింది. వెంటనే అక్కడికి చేరుకున్న రైల్వే సిబ్బంది హెూమికను కారు నుంచి బయటకు దింపి, పోలీసులకు అప్పగించారు. హెూమిక మానసిక స్థితి సరిగా లేదని గుర్తించిన పోలీసులు, ఆమెను మొదట చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, అనంతరం ఉస్మానియా ఆసుపత్రిలో సైకాలజిస్టు పరీక్షలు చేయించేందుకు పంపించారు.



## బజారు దీక్షిత జ్ఞాపకార్థంగా

# నోటు పుస్తకాల పంపిణీ

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ప్రముఖ సంఘ సేవకుడు బజారు భిక్షపతి కుమార్తె బజారు దీక్షిత ఇటీవల అకాల మరణం చెందిన సందర్భంగా, ఆమె జ్ఞాపకార్థంగా నోటు పుస్తకాలపై ఆమె చిత్రాన్ని ముద్రించి ఎలిమినేడులోని జెడ్పీహెచ్ఎస్, ప్రైమరీ ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం దీక్షిత స్మృతిని సజీవంగా ఉంచేందుకు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల మధ్య ఆమె ఉనికిని నిలిపేందుకు నిర్వహించినట్లు భిక్షపతి తెలిపారు. ఈ సందర్భంగా భిక్షపతి మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో తన ఇద్దరు పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించినట్లు చెప్పారు. , విధి వక్రీకరించి తన కుమార్తె దీక్షిత అకాల మరణం చెందడంతో, ఆ బాధను జీర్ణించుకోలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. మా కుమార్తె జ్ఞాపకంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల మధ్య శాశ్వతంగా నిలిచి ఉండాలనే ఆకాంక్షతో ఈ నోటు పుస్తకాలను పంపిణీ చేశామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ కురుమ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారోజు సుధాకర్, అప్పర్ ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ రమణ, హరిజనవాడ ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు బాలశౌరి, రాజేందర్, వెంకటయ్య, అరుణశ్రీ, శ్రీలత, సుజాత, విజేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాటుకాలువ తవ్వకాలు...

## కొనుగోలు చేసిన భూమే కోల్పోయారు!

అధికారుల చర్యలతో రైతులకు లాభం – బాధితులకు నష్టం... న్యాయం కోసం కన్నీటి వినతి



షాద్ నగర్, జూన్ 26(ప్రజా గొంతుక): కేశంపేట లోని లింగం ధన గ్రామ సర్వే నం. 55లో పాటుకాలువ పునరుద్ధరణ పేరుతో చేపట్టిన తవ్వకాలతో గ్రామంలో కలకలం రేగింది. బుధవారం ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు పోలీసుల పహారాతో కలసి పాటుకాలువను సుమారు 60 మీటర్ల మేర పునరుద్ధరించారు. కాలువ పాత రూట్‌లో లేదన్న ఆరోపణలు, కొందరి భూములకే నష్టం రావడంపై బాధితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పాత రూట్ వదిలి కొత్తదారిలో తవ్వకాలు?గ్రామస్థుల ఫిర్యాదుల మేరకు కాలువ పునరుద్ధరణ చేపట్టినట్లు ఇరిగేషన్ ఏఈఈ ఫసీహా తెలిపారు. అయితే పాటుకాలువ అసలు దారిని వదిలి కొంతమంది నేతల భూములను దాటి వెళ్లకుండా, వీళ్ల ఒత్తిడితో ఇతరుల భూముల్లోనే తవ్వారని రైతులు ఆరోపిస్తున్నారు. భూమిని కొనుగోలు చేసిన వారే నష్టంలో,తాము రూ.12 లక్షలు వెచ్చించి 6 గుంటల భూమిని కొనుగోలు చేశామని, ఇప్పుడు అందులో 3 గుంటలు పాటుకాలువ పేరిట తీసేసారని కుమ్మరి రంగమ్మ, కుమ్మరి పద్మమ్మలు కన్నీటి పర్యంతమయ్యారు. “మా పొలానికి దారి లేక వేరే చోట భూమి కొనుగోలు చేశాం. ఇప్పుడు అదే భూమిలో కాలువ తవ్వారు. ఇది మా జీవితంలో తీరని నష్టం. అధికారుల నిర్ణయం వెనుక ప్రబలుల ఒత్తిడే ఉందని మేము నమ్ముతున్నాం” అంటూ బాధితులు వాపోతున్నారు. అధికారుల వద్ద ఆర్థిక న్యాయం చేయాలంటూ వేడుకున్నారు. కాలువ వచ్చినా కొందరికే లాభంపాటుకాలువ పునరుద్ధరణతో కొంతమంది రైతులకు సాగునీటి వసతి పెరుగుతుందని, పంటలకు మేలు జరుగుతుందని అధికారులు చెబుతున్నారు. కానీ ఇదే సమయంలో కొంతమంది రైతులపై తీవ్ర భూనష్టం తలెత్తిందని స్థానికులు చెబుతున్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నివేదిత, ఇరిగేషన్ అధికారి తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో ఇప్పుడీ అంశం చర్చనీయాంశంగా మారింది.

## యువత మాదక ద్రవ్యాలు వాడితే కఠిన శిక్షలు



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి(మంద అశోక్)మాదక ద్రవ్యాల వినియోగం వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మధిర మున్సిపాలిటీపరిధిలోని దిడుగుపాడులోని షేర్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యాయ చైతన్య సదస్సు జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన మధిర కోర్టు గౌరవ సీనియర్ సివిల్ జడ్జ్ మరియు మండల న్యాయ సేవ అధికార సంస్థ చైర్ పర్సన్ శ్రీమతి ఎన్.ప్రశాంతి మాట్లాడుతూ డ్రగ్స్ తయారు చేయడం వినియోగించడం లాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఉద్బోధించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ తల్లిదండ్రులు అత్యంత జాగ్రత్తతో వ్యవహరించినట్లయితే యువత చెడు వ్యసనాల వైపు మళ్లకుండా మొదట్లోనే గుర్తించి సరైన జాగ్రత్తలు తీసుకోవచ్చు, వారిని ఈ రుగ్మత నుండి దూరంగా ఉంచవచ్చని అన్నారు. యువత సామాజిక రుగ్మతలకు దూరంగా ఉండాలని, నేరాలలో ఇరుక్కుని తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు అని ఉద్బోధించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి సభకు విచ్చేసిన మునిసిపల్ ఉద్యోగులు, ప్రజలతో మాదక ద్రవ్యాలు వాడనని, వాడే వాళ్ళని ప్రోత్సహించనని, ఒకవేళ వాడిన వారు మారటానికి ఉన్న అవకాశాలు అన్నిటినీ పరిశీలించి వారికి సహాయం చేస్తానని ప్రతిజ్ఞ చేయించారు. సభ అనంతరం ప్రజలందరితో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షేర్ స్వచ్ఛంద సంస్థ బాధ్యులు గోపాలరావు, స్థానిక మైనారిటీ కళాశాల ప్రిన్సిపాల్ షేక్ షమీమ్,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి పుల్లారావు,సీనియర్ న్యాయవాదులు వాసంశెట్టి కోటేశ్వరరావు, చావలి రామరాజు, పారా లీగల్ వాలంటీర్స్ పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన ప్రతి ఒక్కరూ రేషన్ కార్డుకు అప్లై చేసుకోండి

### మధిర మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి(మంద అశోక్)సూరంశెట్టి కిషోర్ మాట్లాడుతూ గత పది సంవత్సర కాలంలో రేషన్ కార్డు లేక ఇబ్బంది పడుతున్న ప్రతి ఒక్కరు మీ సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ప్రజా పాలన ప్రభుత్వం కల్పిస్తుంది. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకొని రేషన్ కార్డు పొందవలసిందిగా కోరుతున్నాము. ఈ మధ్య కాలంలో జరిగిన గ్రామ సభలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరు కూడా మీ సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.



## మత్తుపదార్థాలకు బానిస కావొద్దు

### ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు: మోకిల సీఐ వీరబాబు గౌడ్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి మత్తుపదార్థాలకు బానిస కావొద్దు. ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని మోకిల సీఐ వీరబాబు గౌడ్ అన్నారు. తెలంగాణ నార్కోటిక్ బ్యూరో ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల అనర్థాలపై స్కూళ్ళు, కాలేజీలలో అవేర్నెస్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా యాంటీ డ్రగ్స్ అవేర్ నెస్ వీక్ 2025”నువీక్ 2025”ను మోకిల పోలీసులు గురువారం శంకర్‌పల్లి మండల పరిధిలోని మోకిల గ్రామపంచాయతీ, కొండకల్ ప్రభుత్వ పాఠశాల, గ్లోబల్ ఇంటర్నేషనల్ స్కూల్ లలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు డ్రాయింగ్ కాంపిటేషన్, స్లోగన్ రైటింగ్ కాంపిటీషన్ ప్రోగ్రామ్ నిర్వహించారు. కాంపిటేషన్ లో ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు పోలీసులు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సీఐ వీరబాబు గౌడ్ మాట్లాడుతూ యువత గంజాయి డ్రగ్స్, తదితర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు బాగా చదివి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో క్రైమ్ సిఐ సమరం రెడ్డి, ఎస్సైలు కోటేశ్వరరావు, పద్మ, ఉపాధ్యాయులు రఘునందన్ రెడ్డి, దీప్తి, స్థానిక బిజెపి, కాంగ్రెస్, టీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ బోనాలు సంస్కృతికి

# ఐక్యతకు నిలుస్తాయి

ఆషాడ మాసంలో మత పోచమ్మ బోనాల ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా ప్రాథమిక పాఠశాల మాజీ చైర్మన్ కందుకూరి శ్రీహరి (బాషా బాయ్)

మన సాక్షి గొంతుక జూన్ 26 మెదక్ జిల్లా ప్రతినిధి మెదక్ జిల్లా చిన్న శంకరంపేట్ ఆర్ గజగట్లపల్లిలో మతపోచమ్మ అమ్మవారి ఆశీర్వాదంతో భక్తిశ్రద్ధలతో పదుల సంఖ్యలో భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పణ ప్రజలంతా అమ్మ వారి ఆశీర్వాదాలు తెలంగాణ పై ఉండాలని రాష్ట్రంలో అన్ని రంగాల్లో ప్రభుత్వం చేస్తున్నటువంటి కార్యక్రమాలు ప్రజలకు ఆషాడ బోనాల ఉత్సవాల సందర్భంగా ఈసారి బోనాల నిర్వహణకు పండగకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని పేర్కొన్నారు సుఖసంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో ఆరోగ్యలతో గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని పేర్కొన్నారు పిఎసిఎస్ చైర్మన్ కందుకూరి నిరంతర దాత శ్రీహరి నీ భక్తులు శాలువా తో ఘనంగా సన్మానించడం జరిగిందిఆషాడ మాస బోనాల పండగను అంగరంగ వైభవంగా సాంప్రదాయాలకు అనుగుణంగా జరుపుకుంటారని పేర్కొన్నారు అమ్మవారి ఆశీర్వాదంతో ఈ సంవత్సరం సమృద్ధి వర్షాలతో పాడిపంటలతో అందరూ ఆరోగ్యాలతో పిల్లాపాపలతో నిండు నూరేళ్లు ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు సాంప్రదాయాలకు తెలంగాణలో ప్రతి జిల్లాలో ప్రపంచ స్థాయిలో గుర్తించదగిన పండగ వాతావరణం సాంప్రదాయం అని పేర్కొన్నారు ఆషాడ మాస బోనాల కార్యక్రమంలో పోచమ్మ తల్లికి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించడం జరిగిందిఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బండారి యాదగిరి చీకోటి పెద్ద రాములు చికోటి పెద్దింటి రాములు చికోటి రాములు చీకోటి పెద్దింటి పెంటయ్య చికోటి మహేష్ చీకోటి నవీన్ చికోటి శ్రావణ్ కుమార్ చికోటి నర్సింలు చీకోటి అభినందన్ చికోటి ప్రకాష్ చీకోటి గోపాల్ భక్తులు పాల్గొన్నారు

## మధిర మున్సిపాలిటీలోని అధ్వానంగా మారిన రోడ్లు



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి(మంద అశోక్)మధిర మున్సిపాలిటీలోని బురదమయమైన రోడ్ల వల్ల ఎవరికైనా ప్రాణాపాయస్థితి ఏర్పడినప్పుడు కనీసం అంబులెన్స్ పోయే అవకాశం లేదు. మున్సిపాలిటీ పరిధిలోని టీచర్స్ కాలనీలో నివాసం ఉంటున్న సోమవరపు నరసింహారావు అనే ఉపాధ్యాయునికి హార్ట్ ఎటాక్ రావడంతో అంబులెన్స్కు కాల్ చేస్తే ఆ రోడ్ల గుండా అంబులెన్స్ పోయే పరిస్థితి లేకపోవడంతో అతనిని అంబులెన్స్ వద్దకు తీసుకువచ్చే వరకు 20 నిమిషాల సమయం పట్టింది ఈ లోపే ప్రాణాలు కోల్పోయాడు..వర్షాకాలం మొదలైన సమయంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం తీస్తున్న గుంతలు దానివల్ల మట్టి మధిర మున్సిపాలిటీలోని ఆయా ప్రాంతాల్లోని ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది.ఒకవైపుఅభివృద్ధి కార్యక్రమం మరొకవైపు బురదమయమైన రోడ్లతో ప్రజల సమస్య మరి పరిష్కారం ఎప్పుడో అని వాపోతున్నారు.

## పల్లా త్వరగా కోలుకోవాలని చెరువుగట్టులో ప్రత్యేక పూజలు

### నిర్వహించిన మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ నియోజకవర్గం ఎమ్మెల్యే అభివృద్ధి ప్రదాత , ఆపద బంధువుడు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సంపూర్ణ ఆరోగ్యం తో కోలుకొని ప్రజల్లోకి రావాలని ఆ దేవుడి ఆశీస్సులు ఉండాలని నల్లగొండ జిల్లా చెరువుగట్టు లో దేవునికి ప్రత్యేక పూజలను బచ్చన్నపేట మండల మాజీ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే త్వరగా కోలుకోవాలని ఆ దేవుడి ఆశీస్సులు వారికి ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని తెలియజేశారు.

## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి తుర్కయంజాల్: ఆషాఢ బోనాల ఉత్సవాలు ప్రారంభం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి కొత్త కుర్మ శివ కుమార్ , తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ



సర్పంచ్ కౌన్సిలర్ కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్. గురువారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో ఆషాఢ మాసం అమావాస్య కుమ్మరిల తొలి బోనం కట్ట మైసమ్మ అమ్మవారికి నైవేద్యం సమర్పించారు ఈ సందర్భంగా కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్ దంపతులు మాట్లాడుతూ..రాష్ట్రంలో ఆషాఢ మాసంతో పాటు పండుగ వాతావరణానికి శ్రీకారం చుట్టిందని,తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా బోనాల పండుగను,భక్తి, శ్రద్ధలతో ప్రతి ఒక్కరూ బోనాల ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని తెలిపారు.అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని కోరారు.

## కార్మికుల శ్రమను శోషిస్తున్న వేంకటేశ్వర హ్యాచరీస్

### కార్మికుల పక్షాన నిలిచిన పినపాక ప్రభాకర్



మన సాక్షి గొంతుక :రంగారెడ్డి జిల్లా ఫరూక్‌నగర్ మండలం వెలిజర్ల గ్రామంలోని వేంకటేశ్వర హ్యాచరీస్ పరిశ్రమలో పని చేస్తున్న కార్మికులు గత పది రోజులుగా తమ న్యాయమైన హక్కుల కోసం శాంతియుతంగా ఆందోళన చేపట్టినా, యాజమాన్యం నిర్లక్ష్యంగా, బెదిరింపుల ధోరణితో వ్యవహరిస్తోందని కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.అత్యల్ప వేతనాలు, ఈఎస్ఐ, పిఎఫ్, బోనస్, గ్రాట్యుటీ వంటి కార్మిక చట్టాలను కూడా అమలు చేయకపోవడం తీవ్రంగా ఖండించదగిన విషయమని పేర్కొన్నారు.వందలాది కార్మికులు వీళ్ల శ్రమతో సంస్థకు లాభాలు తెచ్చిపెడుతున్నా, వారికి కనీస సౌకర్యాలు ఇవ్వకుండా బానిసల్లా పని చేయించుకుంటున్న పరిస్థితి తీవ్ర నిరసనకు దారితీస్తోందన్నారు.కార్మికుల శ్రమను దోచుకుని లాభాల మీదే దృష్టి పెట్టే యాజమాన్యం తీరును సహించేది లేదు. ప్రభుత్వం, కార్మికశాఖ తక్షణమే జోక్యం చేసుకొని న్యాయం చేయాలి” అని పినపాక ప్రభాకర్ డిమాండ్ చేశారు.అలాగే, ఈ ఆందోళనకు ప్రజాప్రతినిధులు స్పందించి కార్మికుల పక్షాన నిలవాల్సిన అవసరం ఉందని హితవు పలికారు.యాజమాన్యం తీరుతిరగకుంటే, రాష్ట్రవ్యాప్తంగా కార్మిక సంఘాలతో కలసి పెద్ద ఎత్తున ఉద్యమాలు ప్రారంభించనున్నట్టు హెచ్చరించారు.